# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


**శ్రీ కె. చంద్రశేఖరరావు గారు,** తేది: 27.08.2022
**గౌరవ ముఖ్యమంత్రి,**
**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాదు**

**విషయం: ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికోద్యమంపై నిషేధం తొలగించాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల వివిధ రాష్ట్రాల్లోని ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతున్నది. మోటారు వాహన చట్టం -2019, టూరిస్టు పర్మిట్ విధానాల అమలు, బల్క్ బయ్యర్స్‌కు సబ్సిడీ తొలగింపు, గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ పద్ధతిలో విద్యుత్ బస్‌లు తీసుకునిరావడం మరియు ఉన్న చట్టాలను రద్దు చేసి 4 కార్మిక కోడ్‌లను ముందుకు తేవడం వంటి ప్రమాదకర కారణాల వల్ల ప్రజా రవాణా వ్యవస్థలు (ఆర్టీసీలు)కుదించబడుతున్నాయి. దీంతో ప్రజలు ప్రజా రవాణా సౌకర్యాలకు దూరం చేయబడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీని పరిరక్షిస్తామని, విస్తరింపజేస్తామని, అవసరమైన ఆర్థిక సహాయం చేసి, సంస్థ సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రిగా మీరు కూడా అనేకసార్లు హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో అందుకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆర్టీసీ సంస్థతో పాటు, కార్మికులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణీకులపై, విద్యార్థులపై కూడా విపరీతమైన భారం పడుతున్నది. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా కాకుండా లాభ నష్టాల ప్రాతిపదికన చూడడం సరైందికాదు. ఆర్టీసీ కార్మికుల భవిష్యనిధి ట్రస్ట్ నుండి సుమారు రు.1500 కోట్లు ఆర్టీసీ యాజమాన్యం తన స్వంతానికి వాడుకోవడంతో చనిపోయిన కార్మిక కుటుంబాలకు చెల్లించాల్సిన డబ్బులు ఆగిపోయాయి. సీసీఎస్ లోన్స్ చెల్లింపుల కోసం కార్మికుల నుండి యాజమాన్యం రికవరీ చేస్తున్న డబ్బులను ప్రతి నెలా సీసీఎస్‌కు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. కార్మికులకు రావాల్సిన 2017, 2021 వేతన ఒప్పందాలను అమలు చేయలేదు. 6 డీఏలతో పాటు, 2013 అరియర్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంస్థలో యూనియన్‌లను రద్దు చేయడం వల్ల సమస్యలు కూడా చెప్పుకునే స్వేచ్ఛ కరువైంది. కార్మికులపై యాజమాన్య వేధింపులు ఎక్కువయ్యాయి.

కాబట్టి ఆర్టీసీ సంస్థ మరియు కార్మికుల సమస్యలపై తక్షణమే తమరు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**1) ప్రజా అవసరాల మేరకు బస్సులు పెంచాలి. బస్సుల కొనుగోలుకు అవసరమైన డబ్బులు రాష్ట్రప్రభుత్వమే భరించాలి.**
**2) ఆర్టీసీకి ప్రస్తుతమున్న అప్పులను ఈక్విటీగా మార్చాలి.**
**3) లాభ, నష్టాలతో చూడకుండా ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా చూడాలి.**
**4) ప్రతి సంవత్సరం ఆర్టీసీ ప్రజలకిస్తున్న రాయితీలను పూర్తిగా సంస్థకు తిరిగి చెల్లించాలి.**
**5) ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో 2శాతం నిధులు ఆర్టీసీకి కేటాయించాలి.**
**6) ఆర్టీసీ కార్మికోద్యమంపై నిషేదం తొలగించి, యూనియన్ కార్యకలాపాలకు అనుమతించాలి.**
**7) ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం వేధింపులు లేకుండా చూడాలి**
**8) ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన 2017, 2021 వేతన ఒప్పందాలను వెంటనే చేయాలి**
**9) పెండింగ్‌లో ఉన్న 6 డీఏలతో పాటు, రివైజ్డ్ పేస్కేలు-2013 అరియర్స్ వెంటనే చెల్లించాలి**
**10) ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల నుండి రికవరీ చేసిన రు.850 కోట్లను సీసీఎస్‌కు తక్షణమే చెల్లించాలి.**
**11) రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న రు.1500 కోట్ల కార్మికుల భవిష్యనిధిని తక్షణమే ఆర్టీసీ పీఎఫ్‌ట్రస్ట్‌కు చెల్లించాలి.**

అభివందనములతో,

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి